19వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 15 ఫిబ్రవరి 2025
పేజీలు : 8

# లెదర్ పార్క్ ఏర్పాటుకు సహకరించండి


- కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ను కోరిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 14 : తెలంగాణలో ఏర్పాటు చేయనున్న లెదర్ పార్క్ పరిశ్రమలకు సహకరించాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు.ఢిల్లీలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి పీయూష్ గోయల్ ను కలిసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ నెల 26న హైదరాబాద్ లో జరగనున్న బయో ఏషియా 2025 సదస్సుకు హాజరు కావాలని కేంద్రం మంత్రి పీయూష్ గోయల్ ను ఆహ్వానించారు. అలాగే మంత్రి శ్రీధర్ బాబు రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రి పీయూష్ 2లో

- ప్రజలను పట్టించుకోని ప్రజా "ప్రతినిధి"
- రమ్మన్న చోటుకు పోతే ఎవరూ లేరు
- ఎమ్మెల్యే ఎక్కడ అంటే.... గుడిలో....!
- గుడికి వెళ్తే.... ఇంటికి రమ్మని పిలుపు
- ఇంటికి వస్తే... గంటల సేపు నిరీక్షణ
- ప్రజలను పట్టించు కోకుండా "కారెక్కిన ఎమ్మెల్యే"
- మళ్ళీ పలాన కాడికి రావాలని సూచించిన ఎమ్మెల్యే
- నిరీక్షించి విసిగి "వేసారిన ప్రజలు"
- ఆటోల కిరాయి లేక "తిప్పలు పడ్డ తల్లులు"
- ఇదేమి పద్ధతి అంటూ "ముక్కున వెలేసుకున్న ప్రజలు", పార్టీ కార్యకర్తలు, అభిమానులు
- "పట్టభద్రులు ఓటేసేనా.... అభ్యర్థి గెలిచేనా" ...? అంటూ సొంత పార్టీ కార్యకర్తల గుస గుసలు

# MR.MLA



# పట్టభద్రుల అభ్యర్థితో...

# 'ఎమ్మెల్యే బిజీ-బిజీ'




-చుక్క గంగారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్, జగిత్యాల, ఫిబ్రవరి, 14 : ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఓ ఎమ్మెల్యే.... పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థితో బిజి - బిజీగా ఉన్నారు పాపం.శుక్రవారం తనను కలవడానికి వచ్చిన ప్రజలను, మహిళలను, దూర ప్రాంతం నుండి వచ్చిన వృద్ధులను సైతం ఆ ఎమ్మెల్యే పట్టించుకోకుండా వెళ్లి పోయాడని ఆరోపణలు. నియోజక వర్గంలోని ఆశావాహులు ఎమ్మెల్యే ను కలిసి తమ బాధలు చెప్పుకోవాలని, వినతి పత్రాలు అందించాలని, తగిన న్యాయం, తగు లబ్ధి పొందాలని, వారి - వారి సమస్యలు పరిష్కరించుకోవాలని కలలు గన్నారు. ఎన్నెన్నో ఆశలతో ఉదయత్ పూర్వమే నిద్రలేచి, చలికి గజ - గజ వణుకుతూ... ఎన్నెన్నో వ్యవ ప్రయాసలకు ఓర్చుకొని పొద్దు పొడిసే లోపు సదరు ఎమ్మెల్యేను -2లో

# ఓటమి భయంతో ప్రతిపక్షాలు విష ప్రచారం

- ప్రభుత్వానికి పట్టభద్రులకు వారధినవుతా
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి




చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 14 : రానున్న కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ఓటమిని ముందే అంగీకరించాయని భయంతోనే తనపై ప్రతిపక్షాలు సోషల్ మీడియా ద్వారా వ్యక్తిగతంగా విష ప్రచారం చేస్తున్నాయని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఘాటుగా స్పందించారు.. శుక్రవారం జగిత్యాల జిల్లాలో విస్తృతంగా పర్యటించారు.. ధర్మపురి,జగిత్యాల,కోరుట్ల,నియోజకవర్గాల్లో పట్టభద్రులు కాంగ్రెస్ శ్రేణులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికలకు రిహాల్సర్ లాంటివని కాంగ్రెస్ శ్రేణులంతా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు... కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రభుత్వానికి పట్టభద్రులకు వారధిగా ఉండి వారి సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు... కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని... అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు ప్రకటించి 2లో

# ఏడాదిలోనే 56 వేల ఉద్యోగాలు కల్పించాం

- ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- మొదటి ప్రాధాన్యత ఓటువేసి నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి
- పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి



చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 14 : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని మాజీ మంత్రి, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి,ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా శుక్రవారం జగిత్యాలలోని పొన్నాల గార్డెన్లో పట్టభద్రులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ,ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి,ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపు పై పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు. సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోనే దాదాపు 56 2లో

## విద్యాభివృద్ధికి ఎగ్జిబిషన్ సొసైటీ చేస్తున్న కృషి అభినందనీయం

**-రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 14 :** తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఎగ్జిబిషన్ సొసైటీ చేస్తున్న కృషి అభినందనీయమని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం నాంపల్లి ఎగ్జిబిషన్ ముగింపు వేడుకల్లో ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ సొసైటీ ఆధ్వర్యంలో 20 విద్యాసంస్థలు నడుస్తున్నాయని ప్రస్తుతం డిప్లమా కోర్సులు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు గత ఏడాది ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లుగా ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంజనీరింగ్ కోర్సులను ప్రారంభించబోతున్నామని తెలిపారు. 56 రోజులపాటు కొనసాగిన ఎగ్జిబిషన్ను 17.46 లక్షల మంది సందర్శించారని 2000 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వాస్తవానికి జనవరి 1 నుండి ఎగ్జిబిషన్ ప్రారంభం కావాల్సి ఉండగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి నివాళిగా రెండు రోజులుగా ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఎగ్జిబిషన్లో పూర్తిగా విజయవంతం నిర్వహించడం జరిగిందని ఎందుకు సహకరించిన ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులకు పోలీసులకు ఇతర ప్రభుత్వ అధికారులకు నా అభినందనలు అని శ్రీధర్ బాబు అన్నారు.

## లెదర్ పార్క్ ఏర్పాటుకు సహకరించండి

**మొదటి పేజీ తరువాయి...** గోయల్ కు మంత్రి శ్రీధం బాబు వివరించారు.కరీంనగర్ జిల్లా రుక్మాపూర్, జనగాం జిల్లా స్టేషన్ ఘన్పూర్ మెగా లెదర్ పార్క్ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ను కోరిన మంత్రి శ్రీధర్ బాబు నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలెప్ మెంట్ కార్పోరేషన్ జహీరాబాద్ నోడ్ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ను కోరిన మంత్రి శ్రీధర్ బాబు ఓసాకా ఎక్స్ పో 2025 సదస్సులో తెలంగాణ భాగస్వామ్యం అవుతుందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కు మంత్రి శ్రీధర్ బాబు వివరించారు.

## వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఆరు నెలల గడువు పొడగింపు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 14.** వ్యవసాయ సహకార పరపతి సంఘాల గడువును ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించినట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. వ్యవసాయ మరియు సహకార శాఖ పిఏసిఎస్, డిసిసిబి లు మరియు టి జి సి ఏ బి,లు అవుట్ గోయింగ్ మేనేజింగ్ కమిటీల నియామకం వాటి సంబంధిత పదవీకాలం పూర్తి అయిన తేదీ నుండి ఆరు నెలల కాలానికి లేదా ప్రభుత్వం నుండి తదుపరి ఉత్తర్వులు జారీ అయ్యే వరకు తొలగించడం జరిగిందని ప్రభుత్వపరంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాష్ట్రంలో పిఏసిఎస్ పునర్వ్యవస్థీ కర్ణ కోసం నిర్దిష్ట ప్రతిపాదన పంపాలని డిసిసిబి లకు డిసిఓలు మరియు ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. సహకార సంఘాల వ్యవహారాలను నిర్వహించడానికి నియమించాలని సహకార డైరెక్టర్ మరి సహకార సంఘాల రిజిస్ట్రర్ను ఇందుమూలంగా ఆదేశించారు.

# పట్టభద్రుల అభ్యర్థితో "ఎమ్మెల్యే బిజి - బిజీ"

**మొదటి పేజీ తరువాయి....** కలువడానికి వచ్చారు.కానీ.... ఆ ఎమ్మెల్యే మాత్రం ప్రజలను కలువకుండానే పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కోసం పరుగు - పరుగున వెళ్ళిపోయారు. పలాన సంఘం కాడికి రండి అక్కడ కలుద్దాం అంటూ ఎమ్మెల్యే తన కారెక్కి వెళ్లి పోయారు.సదరు ప్రజలు ఎలాగో తిప్పలు పడుతూ.... అవసరం మనది కదా అంటూ... గులుగుకుంటూ ఆయన సూచించిన సంఘం వద్దకు హుటాహుటిన వెళ్లారు.అక్కడ సదరు ఎమ్మెల్యే లేక పోవడంతో.... ఆశ్చర్య పోయారు. అరే.... మా ఎమ్మెల్యే ఏరి ఇక్కడికి రమ్మన్నారు కదా.... అని ఆరా తీయగా గుడికి వెళ్లారని తెలిసింది.తీరా గుడి వద్దకు వెళ్లి గుడి ఎదుట భిక్షాటన లాగా ఎమ్మెల్యే కొరకు పడిగాపులు కాశారు ఆ ఆశావాహులు.గుడి దర్శనం చేసుకొని వచ్చిన ఆ ఎమ్మెల్యే తాను చెప్పిన సంఘం వద్ద తన పార్టీ కార్యకర్తలు ఎవరూ లేరని తెలుసుకొని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థితో కారెక్కి తన ఇంటి ముఖం పట్టారు.అయ్యా .... మీ కొరకే వచ్చాం.... అని ప్రజలు సదరు ఎమ్మెల్యే ను వేడుకోగా.... ఇంటికి రండి అక్కడ కలిసి మాట్లాడుదాం అంటూ... కారెక్కి ఇంటికి వెళ్లి పోయారు.ఇక గత్యంతరం లేక ఆ ప్రజలంతా ఎమ్మెల్యే గారి ఇంటి దారి పట్టి ఎలాగో... తిప్పలు పడుతూ ఎమ్మెల్యే నివాసానికి చేరుకొన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థితో లోపల ఉన్న ఎమ్మెల్యే కొరకు అక్కడ గంటల తరబడి వేచి ఉన్నారు ఆశావాహులు.ఎమ్మెల్సీ అభ్యర్థితో కాసేపు ముచ్చటించి, తనకి కావలసిన వారిని మాత్రమే లోపలికి పిలిపించుకొని మాట్లాడి తేనీటి విందు కూడా ముగించుకొని సదరు ఎమ్మెల్యే.... కారెక్కి వెళ్లి పోసాగారు.....మళ్ళీ ప్రజలంతా... తన పార్టీ కార్యకర్తలు సైతం ఎమ్మెల్యే కారు వద్దకు వెళ్లి అయ్యా.... మీ కొరకే కదా ఇంత సేపటి నుండి వేచి చూస్తున్నాము... అక్కడికి అంటే అక్కడికి వచ్చాం..., అక్కడ మీరు లేకపోవడంతో గుడి కాడ ఉన్నారంటే... గుడి ముందు కాపు కాశాం.... మళ్ళీ ఇంటికి రమ్మని అంటే ఇంటికి వచ్చి గంటలు అయిపాయే... అని ఎమ్మెల్యేతో అనబోయే సరికే.... ఆయన కారెక్కి వెళ్తూ.... అదే.... పలాన సంఘం కాడికి రండీ అంటూ ఎమ్మెల్యే మళ్ళీ కారెక్కి వెళ్ళిపోయారు.ముచ్చటగా మూడు సార్లు ఎమ్మెల్యే మాటలు విని విసిగి వేసారిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే వైఖరిపై మండి పడుతూ పలు ఆరోపణలు చేస్తూ.... అక్కడి నుండి కొందరు విసుగుతో వెళ్ళిపోయారు. గంత్యంతరం లేక ఇంకొందరు ఎమ్మెల్యే చెప్పిన సంఘం కాడికి వెళ్లారు.

మరికొందరు సంఘం కాడికి వెళ్ళడానికి వాహనాలు లేక, ఆటోలకు చార్జీలకు డబ్బులు లేక తిప్పలు పడ్డారు.ఇదంతా గమనించిన పార్టీ కార్యకర్తలు సైతం ఎమ్మెల్యే ప్రవర్తన పట్ల అసంతృప్తి వెళ్లగక్కారు.ఏది ఏమైనా ఎమ్మెల్యే వైఖరి, ఆయన ప్రవర్తన ఇలాగే ఉంటే చాలా కష్టం అని అక్కడ ఉన్న ప్రజలంతా, పార్టీ కార్యకర్తలతో సహా ముక్కున వేలేసుకున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో "పట్టభద్రులు ఓటేసేనా....? అభ్యర్థి గెలిచేనా" ...?? అంటూ సొంత పార్టీ కార్యకర్తలే గుస గుసలాడారు.

# ఏడాదిలోనే 56 వేల ఉద్యోగాలు కల్పించాం

**మొదటి పేజీ తరువాయి...** వేల నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిందన్నారు. గత 10 ఏళ్ల బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగాలు కల్పించిన పాపాన పోలేదని విమర్శించారు.నిరుద్యోగులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ గడపగడపకు వెళ్లి పట్టభద్రులను కలిసి మన ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు వివరించి పట్టభద్రుల ఓట్లు అడగాలని సూచించారు. గత ఎన్నికల్లో ఎలా కష్టపడ్డారో అదే విధంగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కోసం మనందరం కష్టపడి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను, నాయకులను వారు కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రతిష్టను ఇనుమడింపజేయడానికి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు నా గెలుపు నాంది కావాలనిచెబుతూ , మొదటి ప్రాధాన్యత ఓటు వేసినన్ను ఎమ్మెల్సీగా గెలిపించాలని పట్టభద్రులను నరేందర్ రెడ్డి కోరారు. తాను జగిత్యాల జిల్లా వాసిని అంటూ జగిత్యాల జిల్లాకు చెందిన జీవన్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీగా ప్రాతినిధ్యం వహిస్తున్నారని అలాగే ఈ ఎన్నికల్లో కూడా మళ్ళీ జగిత్యాల జిల్లా వాసులకే వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ నరేందర్ రెడ్డి కోరారు.

జగిత్యాల పేరును తాను నిలబెడుతానని స్పష్టం చేశారు. విద్యా హాబ్ గా మారుస్తానని, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల కోసం కృషి చేస్తానని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. నరేందర్ రెడ్డి విజయం సాధిస్తారని తెలిసిన ప్రతిపక్షాలు ఎలాగైనా నన్ను ఓడించాలని లక్ష్యం పెట్టుకుని సోషల్ మీడియాలో అసత్యపు ప్రచారం చేస్తున్నారని దీన్ని పూర్తిగా ఖండిస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, కొత్త మోహన్,గాజంగి నందయ్యా,మహంకాళి రాజన్న, బండ శంకర్,గాజుల రాజేందర్, అల్లాల రమేష్ రావు,దుర్గయ్య, నక్క జీవన్,జున్ను రాజేందర్, మాసర్తి రమేష్, మన్సుర్,బీరం రాజేష్,నేహాల్, పరీక్షిత్ రెడ్డి, స్వామిరెడ్డి, ముఖేష్ ఖన్నా,చిట్ల అంజన్న, పుప్పాల అశోక్, ధర రమేష్, బెత్తపు లక్ష్మణ్, తాంద్ర సురేందర్, బొల్లి శేఖర్, పిప్పరి అనిత, గోపు మాధవి, చిట్ల లత, హనుమండ్ల జయశ్రీ, సుభాష్, జితేందర్, రాంచంద్రారెడ్డి,గోళ్ళ తిరుపతి, అంకతి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతో ప్రతిపక్షాలు విష ప్రచారం





**మొదటి పేజీ తరువాయి...** నిరుద్యోగ యువతకు భరోసా కల్పించిందని అన్నారు.. ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతిపక్షాలు సోషల్ మీడియా ద్వారా చేసే విష ప్రచారాలను తిప్పికొట్టాలని.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి ప్రతి పట్టభద్రుని కలిసి వివరించాలని తెలిపారు.. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరు లక్ష్మణ్ కుమార్.. ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింగ రావు పలువురు మండల అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ లు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## యువ రైతుకు బ్రెయిన్ డెడ్

# అవయవాల దానంతో నలుగురికి ప్రాణధానం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 14 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలం గొడిశెలపేట కు చెందిన యువరైతు ముస్కు రాజేందర్ రెడ్డి వయస్సు (35) గత వారం రోజుల క్రితం ఉన్న పలంగా తల తిరిగి అపస్మారక స్థితిలోకి వెళ్ళగావెంటనేఆయన కుటుంబసభ్యులు కరీంనగర్లోని ఆసుపత్రికి తరలించగా సిటీ స్కాన్ తీసిన వైద్యులు బ్రెయిన్ స్ట్రోక్ గా గుర్తించి వెంటనే ఆపరేషన్ చేసినప్పటికి మెరుగైన వైద్యంకోసం యశోద సోమాజిగూడ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రాణం కాపాడేందుకు అన్ని రకాల వైద్యసేవలుఅందించినప్ప టికి చివరికి గురువారం బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులుతెలిపారు.దీనితో వైద్యులు బ్రెయిన్ డెడ్ఐన యువరైతు రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులనుసంప్ర దించిఅవయవాలు దానం చేస్తేనలుగురికిప్రాణధానం చేసిన వారు కాగలరనికోర గా,కుటుంబసభ్యులు ముస్కుసంజన,భూదవ్వ, మహేందర్ రెడ్డి దేవేందర్ రెడ్డి లు పెద్దమనసు చేసుకొని నలుగురి ప్రాణాలు నిలబెట్టడా నికి అవయవ దానం చేయడాని కి ఒప్పుకున్నారు. మృత్యువుతో వారం రోజులు పోరాడి బ్రెయిన్ డెడ్ అయిన యువరైతుఅవయ వదానాలతో నలుగురుకి ప్రాణ ధానం చేయడానికి తీసుకున్న నిర్ణయంపట్ల పలువురు అభినం దించారు, యువరైతు రాజేందర్ రెడ్డికి స్వర్గలోక ప్రాప్తి కలగాలని వీరి కుటుంబానికి మంచి జరగా లని మనమూ కోరుకుందాం.

## ఎల్వోసి అందించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 14 :** జగిత్యాల పట్టణంలోని 14వ వార్డుకు చెందిన సుద్దాల సతీష్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడని స్థానిక నాయకులు కూతురు శేఖర్ ఈ విషయాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ప్రభుత్వం నుండి రూ.1లక్ష ఎల్వోసి మంజూరు చేయించారు. శుక్రవారం మంజూరైన ఎల్వోసిని సుద్దాల సతీష్ కుటుంబసభ్యులకు అందించారు. ఎల్వోసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కు సతీష్ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలెపే రాజేందర్, కూతురు శేఖర్,సుద్దాల గంగాధర్,ఏనుగుల రాజేందర్, ప్రవీణ్ రావు, రంగు మహేష్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.


## బాధిత రైతును ఆదుకుంటాం

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 14 :** జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్ గ్రామానికి చెందిన ఆదె మోహన్ అనే రైతు పశువుల కొట్టంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరుగగా శుక్రవారం బాధిత రైతును జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధిత రైతును ఆదుకుంటామని, ప్రభుత్వపరంగా ఆర్థికసాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం గ్రామానికి చెందిన మారి శెట్టి సూర్యప్రకాష్ మాతృమూర్తి సుశీల మృతి చెందగా వారి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్ అంకం సతీష్, చిత్తారి మల్లారెడ్డి, ఆరిగెల మహేష్. రవి, రాజాగౌడ్, శ్రీను, వినోద్, అశోక్, రాజన్న, జలపతి, లక్ష్మినారాయణ, శేఖర్, జగదీష్, విజయ్, లింగారెడ్డి, నారాయణగౌడ్, శంకర్, ధనేశ్వర్రావు తదితరులున్నారు.

## మల్లన్నస్వామిని దర్శించుకున్న జువ్వాడి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 14 :** మెట్ పల్లి మండలం లోని ఆత్మకూరు గ్రామంలో జరుగు తున్న మల్లన్నస్వామి జాతర ఉత్సవాల్లో శుక్రవారం టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జువ్వాడి కృష్ణారావును శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లింగం, రాజోజి భూమయ్య, పిడుగు తిరుపతిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విధులను బహిష్కరించిన న్యాయవాదులు



**చురకలు విలేకరి, మెట్పల్లి, ఫిబ్రవరి 14 :** రంగారెడ్డి జిల్లా కోర్టులో ఓ హత్యాయత్నం కేసులో నేరస్తుడు రంగారెడ్డి జిల్లా మహిళా న్యాయమూర్తి పై చెప్పు విసిరిన ఘటనపై శుక్రవారం కోర్టు విధులను బహిష్కరించినట్లు మెట్ పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి తెలిపారు. ఈ సందర్బంగా ఆయన కరణ్ సింగ్ అనే నిందితుడు ఓ వ్యక్తిపై తల్వార్ తో దాడి చేసి హత్య చేసేందుకు యత్నించిన ఘటనలు రెండు రోజుల క్రితం రంగారెడ్డి జిల్లా 9వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి హరీష యావజీవ కారాగారశిక్ష విధించడం జరిగిందని, మరో హత్య కేసులో పోలీసులు జైల్లో ఉన్నటువంటి కరణ్ సింగ్ నిందితున్ని కోర్టులో హాజరుపరచగా అకస్మాత్తుగా చెప్పు విసురగా ఆ చెప్పు జడ్జికి తగలకుండా పక్కనే పడిపోయిందని, వెంటనే నిందితుడు కోపంతో నాకే యావ జీవ కారాగార శిక్ష వేస్తారా అంటూ దుర్భాషలాడం మొదలుపెట్టాడని, దాంతో మరో కేసులో మూడవ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఎదుట నిందితున్ని హాజరు పరచగా అతను అక్కడ న్యాయవాదులను కూడా దూషించాడని, కరణ్ సింగ్ పై వెంటనే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాంబాబు, కార్యదర్శి వేణుగోపాల్, న్యాయవాదులు కే శ్రీనివాస్, వెంకటస్వామి, రాజ్ మహమ్మద్, ఉజ్జల శ్రీనివాస్, యుద్ధ వీర్, అలాల సత్య నారాయణ, భానుమూర్తి, మధుసూదన్ రెడ్డి, శేఖర్, జగన్, సుధాకర్, గంగాధర్, రాజారెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, రామ్ రెడ్డి, ప్రవీణ్, సుదర్శన్, నర్సా గౌడ్, అశోక్, మహిళా న్యాయవాదులు స్రవంతి, మానస, కావేరి, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీని పరిశీలించిన కమిషనర్



**చురకలు ప్రతినిధి,మెట్పల్లి , ఫిబ్రవరి 14 :** వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఈరోజు రేగుంటలో ఉన్నటువంటి నర్సరీని పరిశీలించారు కమిషనర్ మాట్లాడుతూ వచ్చే వర్షాకాలంలో మొక్కలు నాటడానికి బ్యాగ్ ఫీలింగ్స్ చేయడం జరుగుతుందని తెలిపినారు మరియు నర్సరీలో ఉన్నటువంటి మొక్కలను పరిశీలించి ఆ మొక్కలకు వాటర్ పట్టడాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపినారు వచ్చే ఎండాకాలం దృశ్య మొక్కలకు నీడ ఉండేందుకు గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపినారు నర్సరీలో ప్రతిరోజు మొక్కలకు నీరు పోయవ లెనని పిచ్చి గడ్డిని ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందికి ఆదేశించినారు.ఈ కార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, జూనియర్ అసిస్టెంట్ విజయ్,ముజీబ్, అనిల్, నిజాం, అశోక్, నరేష్ హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో స్తంభంపల్లిలో ఎడ్లబండ్ల పోటీలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 14 :** జగిత్యాల జిల్లా, వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స వాల్లో బాగాంగా శుక్రవారం ఎడ్లబండ్ల పోటీలు ఘనంగా జరిపారు. ఈపోటీలో గొల్లపల్లిమండలం షకల్ల గ్రామానికి చెందిన రమేష్, జగదేవ్ పేట గ్రామానికి చెందిన మెట్పల్లి అజయ్ లకు చెందిన ఎడ్ల బండ్లు ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలువగా, షేక్ ఇమ్రాన్ పత్తిపాక పెంటయ్య ఎడ్ల బండి కి తృతీయ స్థానంలభించింది. ప్రథమబహుమతిగాపావుతులం బంగారంను గొల్లపల్లి మండ లం శకల్ల గ్రామానికి చెందిన జంగిలి లక్ష్మణ్ అందజేయగా,ద్వితీయ బహుమతి ఎనిమిది తులాల వెండిని జగిత్యాలకు చెందిన జిజిఎం పవన్,తృతీయ బహుమతి నాలుగు వెండిని స్థంభంపల్లి గ్రామానికి చెందిన పాదం అన్విక్ పటేల్ లు విజేత లకుఅందజేశారు.ఈకార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ చింతల రాజయ్య, కమిటీ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ మంత్రిని కలిసి పలు సమస్యలు వివరించిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి,మెట్పల్లి, ఫిబ్రవరి :** 14మెట్ పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామంలో గల ఎల్లమ్మ దేవాలయన్నీ గత 100 సంవత్సరాలుగా గ్రామ కమిటీ వారు పర్యవేక్షిస్తున్నారు.ఇట్టి దేవాలయాన్ని ఎండోమెంట్ లోకి తీసుకోవడం సరైన నిర్ణయం కాదని ఇట్టి విషయాన్ని పునరాలోచించి గ్రామ కమిటీకి అప్పజెప్పాలని అలాగే.ఇట్టి విషయంపై గ్రామస్తులంతా కలిసి ధర్నా నిర్వహించిన విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు.ఇట్టి విషయంపై స్పందించి వెల్లుల్ల ఎల్లమ్మ దేవాలయాన్ని గ్రామ కమిటీకి అప్పజెప్పాలని మంత్రి కొండా సురేఖ ని కలిసి విన్నవించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

# ఎన్నికలు ఏవైనా గెలుపు కాంగ్రెస్ దే.....

**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్..**

**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 14 :** రాష్ట్రంలో ఎన్నికలు ఏవి జరిగిన గెలుపు కాంగ్రెస్ అభ్యర్థులదేనని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా శుక్రవారం ధర్మపురి పట్టణంలోని స్థానిక బ్రాహ్మణ సంఘంలో పట్టభద్రులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపు పై పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశనిర్దేశం చేస్తూ ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్




పార్టీ నాయకులు,కార్యకర్తలు కష్టపడి మన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని, పిలుపునిచ్చారు. పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపెంచేందుకు ప్రతి కార్యకర్త సైనికునిల పనిచేయాల న్నారు.ధర్మపురి నియోజకవర్గ పట్టబద్రులు కాంగ్రెస్ పార్టీ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని,మన ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలం లోపే దాదాపు 56 వేల నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించింది మన రేవంత్ రెడ్డి ,మన కాంగ్రెస్ ప్రభుత్వమని,కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండే ప్రభుత్వమని,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఇంటింటికి గడపగడపకు వెళ్లి పట్టభద్రులను కలిసి మన ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాల న్నారు.ఎమ్మెల్యే ఎన్నికల్లో నాకోసం ఎలా అయితే కష్టపడ్డారో అదే విధంగా ఈరోజు ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కోసం మనందరం కష్టపడి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు.నరేందర్ రెడ్డి అంటే ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి విద్యా పట్ల ఉద్యోగాల పట్ల అనుభవం ఉన్న వ్యక్తి అని, కరీంనగర్ అదిలాబాద్ నిజాంబాద్ మెదక్ పట్టభద్రులు అందరూ మీ మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డి కి వేసి వారిని భారీ మేజారిటీతో గెలిపించాలని కోరుతున్నానని తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యల పై తనకు పూర్తి అవగాహన వుంది వారి అన్ని సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.అంతకుముందు ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తో ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహ స్వామి ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి, బుగ్గారం,గొల్లపల్లి, వెల్గటూర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంఘనబట్ల దినేష్,వేముల సుభాష్, నిశాంత్ రెడ్డి, శైలందర్ రెడ్డి, వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గోపిక, నాయకులు వేముల రాజేశ్, చిలుముల లక్ష్మణ్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదవీవిరమణ ఉద్యోగుల పడిగాపులు...

**-జిల్లాలో 600 మందికి పైగా ఉద్యోగుల, ఉపాధ్యాయుల,అధికారుల పదవీ విరమణలు**

**-ప్రభుత్వం పై ఏటా రూ.40 వేల కోట్ల రిటైర్మెంట్స్ భారం ఏడాది దాటినా తప్పని పెన్షనర్ల తిప్పలు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 14 :** రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందితే అప్పులు తీర్చుకుందాం, పిల్లల పెండ్లిళ్ళు చేద్దాం,అద్దె ఇంటి అవస్థలు లేకుండా స్వంత ఇల్లు కట్టుకుందాం.. జీవిత చరమాంకంలో ప్రశాంతంగా జీవిద్దాం ..! అనుకుంటున్న ఉద్యోగ విరమణ పొందిన అధికారులు, ఉద్యోగులు,ఉపాధ్యాయులు ఆలోచి స్తుంటారు. 30 ఏళ్ల పాటు ప్రభుత్వ విధులు నిర్వర్తిస్తారు.పదవీ విరమణ చేసిన తర్వాత శేష జీవితాన్ని ప్రశాంతముగా గడుపాలని కోరుకుం టారు. ఉద్యోగం చేసినంత కాలం తాను దాచుకున్న జీ.పి.ఎఫ్,టి.జి.ఎల్.ఐ.సి, ఆర్జిత సెలవుల సొమ్ములు అందుతాయని, ప్రభుత్వం నుంచి గ్రాట్యుటీ లభిస్తుందని ఆశిస్తారు.పిల్లల చదువులు, వివాహాలు,సొంతింటి నిర్మాణం,చేసిన అప్పులు తీర్చడం..ఇలా ఎన్నో ప్రణాళికలు వేసుకొని ఉంటారు.అయితే అవసరాలకు అక్కరకు వస్తాయని ఆశిస్తుంటారు. 61 ఏళ్ల పైబడి నడవడానికి ఇబ్బందులు పడే వారు,పక్షవాతం, ఇతర వ్యాధులతో బాధలు పడే వారు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. పదవీ విరమణ ప్రయోజనాలు అందని ద్రాక్షలుగా మిగిలాయని రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లాలో 616మంది రిటైర్డ్ ఉద్యోగులు, ఉపా ధ్యాయులు ,అధికారులకు ప్రభుత్వం ఏడాది దాటినా రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపులు చేయడం లేదు.ఒక్కొక్కరికీ సగటున రావాల్సిన మొత్తం రూ.70-80 లక్షలు.వారికి రిటైర్మెంట్ ప్రయో జనాలు అందక పోవడంతో కొందరు పెన్షనర్ల నేతల సహకారం తో హైకోర్టు మెట్లు ఎక్కారు. జగిత్యాల పట్టణానికి చెందిన నలుగురు అధికారులకు,మరో 6 గురు ఉద్యోగులకు పదవీ విరమణ చెంది ఏడాది దాటినా ప్రయోజనాలు మంజూరు కాలేదు. ఆ అధికారులు,ఆ ఉద్యోగులు చివరకు పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ సహకారంతో రాష్ట్ర స్థాయిలో కృషి చేస్తే జీ.పి.ఎఫ్.డబ్బు ,,మెడికల్ రీయంబర్స్ మెంట్ , గ్రాట్యుటీ,ప్రతి నెల పెన్షన్ మాత్రమే చేతికి వచ్చిందని ,మిగితా బెనిఫిట్స్ కోసమే ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. మెట్ పల్లి,కోరుట్ల డివిజన్ ల కు చెందిన 12 మంది రిటైర్డ్ ఉద్యోగులు మాట్లాడుతూ తాము తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ , కోరుట్ల ,మెట్ పల్లి పెన్షనర్స్ అధ్యక్షులు పబ్బా శివానందం, వి.ప్రభాకర్ రావు ల సహకారంతో బెనిఫిట్స్ కోసం హైకోర్టు లో కేసులు దాఖలు చేశామన్నారు. జగిత్యాల డివిజన్ కి చెందిన ఆరుగురు రిటైర్డ్ ఉద్యోగులు మాట్లాడుతూ తాము 2024 మార్చి 31 న రిటైర్ అయ్యా మని,రిటైర్మెంట్ ప్రయోజనాలు రూ.60 లక్షల వరకు రావాల్సి ఉందని, అందకపోవడంతో పిల్లల వివాహాల కు,ఇంటి నిర్మాణం ,తదితర వైద్య అవసరాలకోసం అప్పుల పాలయ్యామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రాష్ట్ర స్థాయిలో కృషి చేస్తున్నాం.**

**హరి ఆశోక్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు,తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్,జగిత్యాల జిల్లా.**

పదవీవిరమణ పొందిన వారికి జీ.పి.ఎఫ్.,గ్రాట్యుటీ,పెన్షన్,గ్రూపు ఇన్సూరెన్స్,సంపాదించిన సెలవులు,పెన్షన్ కమ్యూటేషన్ ప్రయోజనాలు అందాలి.రిటైర్మెంట్ అయిన అధికారులకు,ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు కనీసంగా రూ.60 లక్షలకు పైగా ,గరిష్టముగా రూ.కోటి రూపాయల వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఏటా రూ.40 వేల కోట్ల ప్రయోజనాలు అందాల్సి ఉంది.గతంలోఒక్క నెలలోనే ప్రయోజనాలు చేతికి అందేవి.గత ముఖ్యమంత్రి కేసీఆర్ పదవీ విరమణ వయసును 58 నుంచి 61 కి పెంచడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 2024 మార్చి నుంచే రిటైర్మెంట్స్ మొదలయ్యాయని, ఆర్థిక భారంతో రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపుల్లో జాప్యం జరుగుతున్నట్లు ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. ఇటీవల తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కలిసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ సత్వరం చెల్లించాలని ,పదవీ విరమణ వయస్సు పెంచవద్దని కోరుతూ వినతిపత్రం ఇవ్వగా సానుకూలంగా స్పందించారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 14 :** జగిత్యాల రూరల్ మండలంలోని బాలపల్లి గ్రామానికి చెందిన భారతపు శ్రీనివాస్, భారతపు జల దంపతులు అప్పుల బాధతో జనవరి 28న పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. గమనించిన కుటుంబసభ్యులు వారిని ఆస్పత్రికి తరలించగా భారతపు జల చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. మృతురాలి కుమారుడు భారతపు గణేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జగిత్యాల రూరల్ ఎస్ఐ సధాకర్ తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 14 :** జగిత్యాల రూరల్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కడెం తిరుమలేష్ (37) ఫిబ్రవరి 11వ తన బైక్పై నుండి అదుపు తప్పి పడిపోయి తీవ్ర గాయాల పాలయ్యాడు. చికిత్స నిమిత్తం తిరుమలేష్ ను ఆస్పత్రికి తరలించగా, శుక్రవారం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భార్య కడెం రాణి ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జగిత్యాల రూరల్ ఎస్ఐ సధాకర్ తెలిపారు.

## మందుబాబుకు నాలుగురోజుల జైలుశిక్ష

**చురకలు విలేకరి,గొల్లపల్లి, ఫిబ్రవరి 14 :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చిల్వకూడురు గ్రామ శివారులో పోలీసులు వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఆకుల తిరుపతిరెడ్డి మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. దీంతో తిరుపతిరెడ్డి శు క్రవారం కోర్టులో హాజరుపర్చగా స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కరుణాకర్ నాలుగురోజుల విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా గొల్లపల్లి ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని. ప్రతి ఒక్కరుట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని సూచించారు.

## అవయవదానం చేసిన కుటుంబసభ్యులు



**చురకలు విలేకరి, ఎండపల్లి, ఫిబ్రవరి 14 :** ఎండపల్లి మండలంలోని గోడి సెలపేట గ్రామానికి చెందిన ముస్కు రాజేందర్రెడ్డి(35) అనే రైతు ఇటీవలే అనారోగ్యానికి గురై అపస్మారకస్థితిలోకి వెళ్లగా కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతున్న రాజేందర్రెడ్డి బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు.రాజేందర్ అవయవాలను దానం చేయాలని వైద్యులు కోరగా కుటుంబసభ్యులు అంగీకరించి అవయవదాన పత్రాలపై సంతకాలు చేసి వైద్యులకు అందించారు. 8రోజులపాటు మృత్యువుతో పోరాడిన రాజేందర్ రెడ్డి చనిపోతూ కూడా మరో నలుగురి ప్రాణాలు నిలబెట్టారు.

## రవాణాశాఖ కార్యాలయ భవనాలకు అనువైన స్థలం కేటాయించాలి

**-మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 14 :** జగిత్యాల జిల్లా కేంద్రంతో పాటు, కోరుట్ల రవాణాశాఖ కార్యాలయ భవనాలకు అనువైన స్థలం కేటాయించాలని కోరుతూ శుక్రవారం జగిత్యాల ఆర్టీఏ సభ్యులు కమటాల శ్రీనివాస్ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జగిత్యాల జిల్లా రవాణాశాఖ కార్యాలయానికి వరద కాలువ సమీపంలో స్థలాన్ని కేటాయించారని, ప్రైవేట్ భవనంలో అరకొర వసతులతో జిల్లా కార్యాలయం కొనసాగుతుందని, కోరుట్ల రవాణాశాఖ కార్యాలయం సైతం ప్రైవేట్ స్థలం కొనసాగుతుందని దీంతో రవాణాశాఖ అధికారులు, సిబ్బంది, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయడానికి అనువైన స్థలాలను గుర్తించి కేటాయించి భవన నిర్మాణాలకు నిధులు కేటాయించాలని కోరారు. ఈ విషయమై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలం స్పందించారని జగిత్యాల ఆర్టీఏ సభ్యులు కమటాల శ్రీనివాస్ తెలిపారు.

# బిజెపి నేతల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 14 :** ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎల్లారెడ్డిపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ మండల ఇన్చార్జిలు శరత్ రెడ్డి, కంచర్ల పరశురాములు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఉమ్మడి కరీంనగర్ - నిజామాబాద్ - అదిలాబాద్ - మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ బిజెపి బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ



సి.అంజి రెడ్డి మరియు టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య ను గెల్పించటానికి చేపట్టవలసిన కార్యక్రమాలను గురించి వివరించి, కార్యకర్తలతో పట్టభద్రుల అభ్యర్థి అంజి రెడ్డి గారికి మరియు టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య గారికిమొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించేలా కార్యాచరణ రూపుదిద్దుకోవాలని , కార్యకర్తలకు దిశా నిర్దేశం నాయకులు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మద్దుల బుగ్గారెడ్డి కోనేటి సాయిలు నంది నరేష్ బంధారపు లక్ష్మారెడ్డి కృష్ణ హరి ప్రదీప్ రెడ్డి కిరణ్ నాయ క్ రవి నాయక్ బొమ్మాడి స్వామి వంగల రాజు మేడిశెట్టి లక్ష్మణ్ శ్రీశైలం ప్రకాష్ ప్రశాంత్ బాలయ్య రేపాక రామచంద్ర రెడ్డి శ్రీకాంత్ రెడ్డి చందుపట్ల రామ్ రెడ్డి సత్యం రెడ్డి ఎలేందర్ మహేష్ బాబు బాలా గౌడ్ దయాకర్ కిషన్ రెడ్డి శ్రీనివాస్ రవి వేణు రెడ్డి మల్లయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి

**-భూసంస్కరణలు అమలుచేసి ఆరు లక్షల ఎకరాల బంజరు భూములను భూమిలేని వ్యవసాయ కూలీలకు పంచిపెట్టారు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 14 :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య భూసంస్కరణలు అమలుచేసి, ఆరు లక్షల ఎకరాల బంజరు భూములను భూమిలేని వ్యవసాయ కూలీలకు పంచిపెట్టారని మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రొద్ద రామచంద్రం పేర్కొన్నారు.
మాల మహానాడు మండల శాఖ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండులో శుక్రవారం తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి వారు ఘనంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రొద్ద రామచంద్రం మాట్లాడుతూ జాతిరత్నం స్వర్గీయ సంజీవయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య. ముఖ్మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య జీవితంలో వాస్తవ ఘటన ఇది. కొడుకు రాష్ట్రానికే అధినేత అయినా, సాధారణ జీవితానికి విలువనిచ్చింది ఆ తల్లి. కొడుకు ముఖ్యమంత్రిగా ఉన్నా ఆ మాతృమూర్తి వృద్ధాప్య పింఛన్‌కు దరఖాస్తు చేసుకోవడం విశేషం. ఆయన కూడా ఆ నిరాడంబరతనే పుణికి పుచ్చుకున్నాడు. అందుకే ఆ బిడ్డ జాతిరత్నంగా నిలిచిపోయాడన్నారు పదవులకే వన్నె తెచ్చాడని న్యాయవాదిగా పని చేశారు. సంజీవయ్య చురుకుదనం, చొరవను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ ఆయనకు పార్టీ సభ్యత్వం ఇచ్చి రాజకీయాల్లోకి తీసుకువచ్చిందన్నారు. కులాంతర వివాహం చేసుకొని అభ్యుదయ భావాలకు ఆనాడే బీజం వేశారని, ముఖ్యమంత్రిగా సంజీవయ్య అనేక విప్లవాత్మక విధాన నిర్ణయాలు తీసుకున్నారు. సంక్షేమంతో ప్రజలకు చేరువయ్యారనిఅనేక ప్రాజెక్టుల స్థాపనే కాకుండా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. సబ్బండ వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలుపరిచారని. రిజర్వేషన్ల శాతాన్ని ఎస్సీ, ఎస్టీలకు 14 నుంచి 17 శాతానికి, బలహీన వర్గాలకు 24 నుంచి 38 శాతానికి పెంచారు. వృద్ధాప్య పింఛన్లు, కార్మికులకు బోనస్ ఇచ్చే పద్ధతికి శ్రీకారం చుట్టారు. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)ను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలని ఉత్తర్వులు జారీ చేశారు. 'లా' కమిషన్‌ను, లిడ్ క్యాప్, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్, భూగర్భ గనుల సంస్థలను నెలకొల్పారు. ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి చేయూతనిచ్చే ప్రత్యేక ఆర్థిక సహకార సంస్థలను ఏర్పాటు చేశారు. దళిత విద్యార్థులకు ఉపకార వేతనాలను, నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టారు. మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు అడక్ కమిటీ చైర్మన్ ఎడ్ల సందీప్, ప్రతినిధులు పార్టీ నర్సింలు, బండి కిష్టయ్య, సూర్యం, దేవదానం, డేవిడ్, మంత్రి రాజు, దోనుకుల బాలనర్స్, జీడి శ్రీను, బంటు రాజు, లింగాల దాసు, పెరమండ్ల రవి, మంత్రి బాలనర్స్, తదితరులు పాల్గొని మాజీ సీఎం దామోదరం సంజీవయ్యకు ఘనంగా నివాళులర్పించారు.

# కుల గణన పవర్ పాయింట్ ప్రజెంటేషనకు హాజరైన వెలిచాల రాజేందర్ రావు

**చురకలు ప్రతినిధి,కరీంనగర్ ఫిబ్రవరి 14 :**
కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగనన, ఎస్సీ వర్గీకరణ పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ టీపీసీసీ అధ్య క్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో హైదరాబాద్లోని గాంధీ భవన్ ప్రకాశం హాల్ లో శుక్రవారం జరిగిం ది. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, నియోజక వర్గ బాధ్యులతో కలిసి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగనన ఎస్సీ వర్గీకరణ పై పీసీసీ అధ్యక్షుడు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ చేపట్టని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా కుల గణన, ఎస్సీ వర్గీకరణ చేపట్టిందని పేర్కొన్నారు. వీటిపై పిసిసి అధ్యక్షుడు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని, గ్రామ గ్రామానా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కుల గణన ఎస్సీ వర్గీకరణ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచించారని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు ఎప్పటికప్పుడు తిప్పి కొట్టి ప్రజలకు నిజాలను వివరించాలని వారు సూచించారని తెలిపారు.



కుల గణన సర్వేపై ప్రతిపక్షాలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాయని, కులగణనతో తమ ఉనికి కోల్పోతామని బీ ఆర్ఎస్,బిజెపి నేతలు ప్రజలను పక్కదారి పట్టిస్తున్నాయని మండిపడ్డారు. గ్రామాల్లో రెండు పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని వెలిచాల రాజేందర్ రావు సూచించారు. కుల గణన ఎస్సీ వర్గీకరణ పై నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మంత్రులు నేతలందరినీ ఆకట్టుకుందని రాజేందర్ రావు పేర్కొన్నారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్షాలకు నూకలు చెల్లాయని వారిని ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

**-ఎల్ఐసి ఉద్యోగులను కలిసి ఓటు అభ్యర్థించిన సుడా చైర్మన్**



**చురకలు ప్రతినిధి,కరీంనగర్ ఫిబ్రవరి 14 :** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రజా పాలనను ఆశీర్వదించాలని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎల్ఐసి ఉద్యోగులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. నరేందర్ రెడ్డి కి పట్టభద్రుల సమస్యల పై పూర్తి అవగాహన ఉందని రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి అన్నిటిని పరిష్కరించగలిగే నాయకుడు నరేందర్ రెడ్డే అని అన్నారు. ఇప్పటికే యాభై ఆరువేల ఉద్యోగాలు కల్పించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం భవిష్యత్తులో అన్ని కాళీలను భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకుంటుందని కోమటిరెడ్డి అన్నారు. ఉద్యోగుల సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దన్న సింగ్,ఎండి తాజ్,శ్రవణ్ నాయక్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,షబానా మహమ్మద్, ముల్కల కవిత,అస్థాపురం తిరుమల జ్యోతిరెడ్డి,రజితా రెడ్డి, హసీనా, స్వప్న, పద్మ, శిల్ప, మూల జైపాల్, నెల్లి నరేష్, సుదర్శన్,కిషన్, సలీమొద్దిన్,షెహన్న, మాసూంఖాన్ , ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ పట్టభద్రులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది

**-బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు**



**చురకలు విలేఖరి చిగురుమామిడి ఫిబ్రవరి 14 :** నిరుద్యోగ పట్టభద్రులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, నిరుద్యోగ భృతి ఇవ్వనులు పట్టబదుల సమస్యలు పరిష్కరిస్తారా అని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు ప్రశ్నించారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. పట్టభద్రులు,ఉపాధ్యాయుల ఎన్నికల సన్నాహక సమావేశంలో బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటి రెడ్డి రాంగోపాల్ రెడ్డిలు హాజరై మాట్లాడుతూ ప్రతి నెల నిరుద్యోగ భృతి కింద రూ.4వేలు ఇస్తామని నిరుద్యోగుల ఓట్లు దండుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని,బిజెపి పట్టభద్రుల,టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి,మల్కకొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయించడానికి బిజెపి శ్రేణులు కృషి చేయాలని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు అన్నారు. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పట్టభద్రులను,ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రుల, టీచర్స్ ల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యల మురళీ మనోహర్,గునుకుల మధుసూదన్ రెడ్డి,బుధర్థి మహేందర్,మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గర్థసు సతీష్,మండల ఉపాధ్యక్షులు కంది శంకర్ పటేల్,గందే చిరంజీవి,పడాల శ్రీనివాస్,నక్క రాజేందర్,సంధవెన బాలయ్య,శ్యమకూర శేఖర్ రెడ్డి, దొంత కర్ణకర్,పేసరి హరీష్,సాగర్ రెడ్డి,నదిగొట్టు కిరణ్,ఆకుల అజయ్,బుర్ర సతీష్,బొల్లి సాయి, పొన్నం శ్రీకాంత్,ఆరెళ్ల శ్రీనివాస్, కనవేని రజినీకాంత్,పైడిపల్లి తిరుపతి,పెంటం కళ్యాణ్,యామ రాము,ఈశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత జర్నలిస్టు రాజశేఖర్‌కు పరామర్శ

**-రూ.10 వేలు సహాయం చేసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు**

**చురకలు ప్రతినిధి,పెద్దపల్లి,ఫిబ్రవరి 14 :** పెద్దపల్లి జిల్లాలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నాయకుడు, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటి సభ్యుడు బందెల రాజశేఖర్ ను పలువురు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) రాష్ట్ర నాయకులు పరామర్శించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు తదితరులు శుక్రవారం పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండంలోని ఆయన



స్వగ్రామం చిన్న రాతుపల్లికి వెళ్ళి రాజశేఖర్‌ను పరామర్శించారు. ప్రమాదానికి గురైన రాజశేఖర్ కుడి కాలుకు బలమైన గాయం కావడంతో వైద్యులు శస్త్ర చికిత్స చేసి కుడి కాలును 70 శాతం తొలగించారు. ఈ సందర్భం గా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దాదాపు 15 సంవత్సరాలకు పైగా ప్రజాశక్తి, నవతెలంగాణ పత్రికల్లో పూర్తికాలం రిపోర్టర్‌గా పని చేసిన బందెల రాజశేఖర్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాలును కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. అత్యంత పేదరికంలో ఉన్న రాజశేఖర్ ప్రస్తుతం పని చేయలేని స్థితిలో ఉన్నాడని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆయనను ఆర్థికంగా ఆదుకోవాలని సోమయ్య కోరారు. ఈ సందర్భంగా పలువురు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు,కరీంనగర్ జిల్లా నాయకులు కలిసి ఇచ్చిన పదివేల రూపాయలను రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య బాధిత జర్నలిస్టు రాజశేఖర్ కు అందజేశారు.



# జర్నలిస్టుల సమస్యలను విస్మరించొద్దు

**-ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి**

**చురకలు విలేఖరి,కరీంనగర్, ఫిబ్రవరి, 14 :** రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం విస్మరించొద్దని,సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయక తప్పదని అన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కులకు గడ్డు పరిస్థితులు ఏర్పడే ప్రమాదముందని,ఈ విషయంలో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. సమస్యలపై పోరాటాలు చేయడానికి ఫెడరేషన్ నాయకత్వం సిద్ధం కావాలని సూచించారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో





గానీ,దేశంలో గానీ జర్నలిస్టుల హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత టీ ఆర్ ఎస్,బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు, వెంకట్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు పెన్షన్ స్కీం అమలుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని డిమాండ్ చేశారు. పెన్షన్ స్కీంతో పాటు జర్నలిస్టుల రక్షణ చట్టం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టులకున్న రైల్వే రాయితీ పాస్ సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వం తీసేయడం అన్యాయమని, ఈ సౌకర్యాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు మాట్లాడుతూ, జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫెడరేషన్ పోరాడుతుందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరేందుల ప్రసాద్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదె కరుణాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొండ సత్తయ్య, సురేష్, సహాయ కార్యదర్శి కిరణ్, కొమ్ము గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగ శబ్-ఏ-బరాత్ వేడుకలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 14 :** కమాన్ పూర్ మండలంలో శబ్- ఏ- బరాత్ వేడుకలు ఘనంగా నిర్వహించు కున్నారు. మండలంలోని గుండారం మండల కేంద్రంలో మరియు రొంపిగుంటలో ఈ వేడుకలను ముస్లిం సోదరులు జరుపుకున్నారు. ముందుగా తమ తమ ఇండ్లలో వంటకాలు వండుకొని తమ తమ స్వర్గస్తులైన



కుటుంబ సభ్యులకు ఫాతిహా ఇవ్వడం ఆనవాయితీ. అలాగే రాత్రంతా మసీదులో జాగారం చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం తమ పూర్వీకుల కోసం సమాధుల వద్దకు వెళ్లి సమాధులపై పూలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శబ్ ఏ బ రత్ ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం షాబాన్ నెలలో 15వ తేదీన వస్తుంది. శబ్ ఏ బరాత్ విశిష్టత గురించి మత గురువులు వివరించారు. ఈ కార్యక్రమంలో రఫీక్ అహ్మద్ ఖాన్ షౌకత్ ఖాన్ ఖాళీ ఖ్, ఇంతియాజ్, మతిన్ ఖాన్, ఆల్ఫాన్ ఖాన్, సజ్జు, దిల్లు, హబీబ్, లల్లు, షాకీర్ ,జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థి



**చురకలు విలేకరి, ధర్మపురి, ఫిబ్రవరి 14 :** ధర్మపురి మండలంలోని గొల్లపల్లి గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి ఆథ్లెటిక్ పోటీల్లో ప్రతిభ చాటారు.ఇటీవల మెట్ పల్లిలో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో హర్షవర్ధన్ పాల్గొని ప్రతిభ కనురచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడు. ఈ నెల 19న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గోనె రమేష్, పీఈటిలు కల్పన, సంతోష్ లు హర్షవర్ధన్ ను అభినందించారు.

## న్యాయాన్ని పరిరక్షించే వాళ్ల పై దాడులు సమాజానికి చేటు

**-కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 14 :** రాష్ట్రంలో, దేశంలో నిత్యం ఏదో ఒక చోట న్యాయవాదుల పై, న్యాయమూర్తుల దాడులు జరగడం బాధాకరమని, ఈ దాడులు న్యాయ వ్యవస్థ పైనే నమ్మకం కోల్పోయేలా చేయడమే కాకుండా న్యాయ వ్యవస్థనే అవమానించేలా నేరప్రవృత్తి ఉన్న కొంతమంది ప్రవర్తిస్తున్నారని, ఈ దాడులను అరికట్టాలంటే కఠినమైన న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి కేంద్రీకరించాలని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి కోరారు. రంగ రెడ్డి జిల్లా కోర్టులో 9వ అదనపు డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు మహిళ న్యాయమూర్తి పై గురువారం రోజు కరణ్ సింగ్ అనే కరడుగట్టిన నేరస్థుడు దాడి చేయడాన్ని నిరసిస్తూ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ న్యాయాన్ని పరిరక్షించే వాళ్ల పై నిత్యం దాడులు చేయడం సమయానికి మంచిది కాదని, సమాజంలో ఏ వ్యవస్థ పైన నమ్మకం ఉంది అనుకుంటే అది ఒక న్యాయవ్యవస్థ పైనే ఉందనే విషయం ప్రభుత్వాలు గమనించాలని, లేనిపక్షంలో ఈ దాడులు ఇలాగే జరుగుతుంటే న్యాయ వ్యవస్థ పై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని వమ్ము చేసే విధంగా కొంతమంది వ్యవహరిస్తున్న తీరును ప్రభుత్వాలు గమనించి అరికట్టే విధంగా న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాల్సిందేనని బేతి మహేందర్ రెడ్డి ప్రభుత్వాలను డిమాండ్ చేసారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టి.రఘువీర్, లైబ్రరీ సెక్రటరీ కే. రాజేందర్, సేనియర్, జూనియర్ కార్యవర్గ సభ్యులు సుంకే దేవకిషన్, బెజ్జంకి శ్రీకాంత్ తో పాటు పెంచాల ప్రభాకర్ రావు, సిరికొండ శ్రీధర్ రావు, బలరాం, సంపత్, రమేష్, శ్రీనివాస్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించింది

**-రాబోయే రోజుల్లో ముఖ్యమైన స్థానం లభిస్తుంది**
**-కార్యకర్తలు అధైర్య పడొద్దంటూ భరోసా**
**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 14 :** కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీమంత్రి, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించిందని రాబోయే రోజుల్లో ముఖ్యమైన స్థానం లభిస్తుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం జగిత్యాలలో కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,ప్రభుత్వవిప్ లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి, పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ , సోనియా గాంధీతో పాటు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జీవన్ రెడ్డి రాజకీయ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రాధాన్యత కల్పించనున్నారని వెల్లడించారు.వచ్చే మార్చి నెలతో జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ పదవికాలం ముగుస్తున్న దృష్ట్యా ఆయన 40 ఏళ్ల ప్రజా జీవితాన్ని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం, అధిష్టానం ఆలోచిస్తుందని త్వరలో మంచి స్థానం ఇవ్వనుందని చెప్పారు. జగిత్యాల అంటే జీవన్ రెడ్డి అని, తెలంగాణ రాజకీయాల్లో మచ్చలేని నాయకుడిగా జీవన్ రెడ్డికి మంచి పేరుందన్నారు. తనను రాజకీయాల్లో ప్రోత్సహించి దగ్గరుండి ఎమ్మెల్యే టికెట్ ఇప్పించి, ఈ స్థాయిలో కూర్చోబెట్టారని జీవన్ రెడ్డి తండ్రి లాంటివారని లక్ష్మణ్ కుమార్ కొనియాడారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో జీవన్ రెడ్డి సేవలు అవసరమని గుర్తించిందని , కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్య పడొద్దని లక్ష్మణ్ కుమార్ భరోసా కల్పించారు. దీంతో సమావేశంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జై జీవన్ అంటూ నినాదలు చేశారు.

# పెద్దపల్లి జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు

**-తస్మాత్ జాగ్రత్త- అగ్గి తెగులు- రైతులకు జిల్లా వ్యవసాయ అధికారి విజ్ఞప్తి**

| S.No | Mandal | Private Dealers | Societies | TS Markfed buffer stock including CRP stock of 300 Mts | Ware House | Total |
|---|---|---|---|---|---|---|
| 1 | Anthergaon | 0 | 15 | | | 15 |
| 2 | Dharmaram | 36 | 55 | | | 91 |
| 3 | Eligaid | 33 | 95 | | | 128 |
| 4 | Julaplli | 3 | 38 | | | 41 |
| 5 | Kamnapur | 73 | 25 | | | 99 |
| 6 | Manthnai | 68 | 55 | | | 123 |
| 7 | Mutharam | 55 | 63 | | | 118 |
| 8 | Odela | 54 | 45 | | | 99 |
| 9 | Palakurthy | 4 | 21 | | | 25 |
| 10 | Peddapalli | 556 | 55 | | | 611 |
| 11 | Ramagiri | 14 | 74 | | | 88 |
| 12 | Ramagundam | 11 | 10 | | | 21 |
| 13 | Srirampur | 49 | 67 | | | 116 |
| 14 | Sulthanbad | 23 | 85 | | | 108 |
| | Total | 979 | 704 | 1,575 | 65 | 3,323 |

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 14 :** పెద్దపల్లి జిల్లాలో యూరియా నిల్వలు సరిపడా అందుబాటులోఉన్నాయని పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి తెలిపారు. రైతులకు యూరియా స్టాక్ ఉన్నట్లు తెలియజేయడం జరుగుతోంది. యాసంగి సీజన్లో సాగువిస్తీర్ణం , రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని 37000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమగుతుందని ప్రణాళికలు తాయారు చేయడం జరిగింది. సరఫరాకోసం అన్ని మండలాల్లో సమగ్రచర్యలు చేపట్టాం. మార్కెఫెడ్ ద్వారా యూరియా నిల్వలను పిఎసిఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ఏ ఆర్ ఎస్ కె (వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు), డీసీఎంఎస్ (జిల్లా కోపెరేటివ్మార్కెటింగ్సొసైటీస్) మరియు ఎఫ్ పి ఓ ఎస్ (రైతు ఉత్పత్తిదారుల సంస్థలు) ద్వారా రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది.. జిల్లాలో నిన్నటి అమ్మకాలు పూర్తవగా మండలాల వారీగా జిల్లాలోయూరియా నిల్వలు : మొత్తంగా పెద్దపల్లి జిల్లాలో 3323 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది.రైతులు గమనించ వలిసింది ఏమనగా యూరియా వాడకం ఎక్కువైతే అగ్గితీగెలు సోకె ప్రమాదం ఉంది కావున జాగ్రత్తగా వాడవలిసింది గా కోరడమయినది.ప్రతి మండలంలో సొసైటీలు మరియు ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా కొనసాగించేందుకు జిల్లా యంత్రాంగం కూడా తరచుగా జిల్లాకు యూరియా కేటాయింపుల కోసం వ్యవసాయ శాఖా డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది అని ఆదిరెడ్డి తెలిపారు ఈ యాసంగి అనగా 01.10.2024 నుండి 14.02.2025 వరకు 30201 మెట్రిక్ టన్నుల యూరియా పెద్దపల్లి జిల్లాకు రావడం జరిగింది.యూరియా సరఫరా అనేది నెల సప్లై ప్లాన్ ప్రకారం ప్రతి రోజు సరఫరా ఉంటుంది అని పేర్కొన్నారు . క్రిబ్ కో ఆర్ ఎఫ్ సి ఎల్ మరియు ఎన్సీఎల్ యూరియా మొత్తం 2500 టన్నులు యూరియా ఈ వారంలో జిల్లాకు రావడం జరిగింది. రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరంలేదు. జిల్లా యంత్రాగం మరియు జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండలవ్యవసాయఅధికారిని సంప్రదించవచ్చు అని తెలిపారు. యూరియా నిల్వలు అవసరాలకు పూర్తిగా సరిపడే విధంగా సన్నద్ధంగా ఉన్నాయి అని పేర్కొన్నారు.

## వి.ఓ సభ్యులకు అవగాహన సదస్సు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 14 :** పెద్దపల్లి ఎంపిడిఓ ఆఫీసు లో వివిధ మండలాల కు చెందిన వి. ఓ సభ్యుల ట్రైనింగ్ సందర్భంగా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ అవగాహన కల్పించారు. ఈ సదస్సులో మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రతలు, ఆడపిల్లల సంరక్షణ, ఉన్నత విద్య, మహిళల హక్కులు, అలాగే బేటీ బచావో బేటీ పడావో యొక్క ముఖ్య ఉద్దేశం వివరిస్తు , అంగన్వాడీ సేవలను, బాల్య వివాహాలను అరికట్టాలని, ఆడపిల్లల పట్ల వివక్షత చూపవద్దని, చైల్డ్ హెల్ప్ లైన్ మరియు సఖి సేవలు, పిసి & పి ఎన్ డి టి చట్టం, సీనియర్ సిటిజన్స్ సేవలు , పని ప్రదేశాల్లో మహిళల పైన జరుగుతున్న దాడులకు సంబంధించిన చట్టం, ఋతు క్రమం, సైబర్ నేరాలపై, అత్యవసర సమయంలో అవసరమయ్యే హెల్ప్ లైన్ నెంబర్ లపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ ప్రతినిధులు, ఐసీపీస్ బృందం సభ్యులు పి. నిర్మల, కల్పన మరియు గ్రామీణ మహిళలు పాల్గొన్నారు.

## సుభాష్ యూత్‌కు వాలీబాల్ కిట్ అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 14 :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుభాష్ యూత్ కు వాలీబాల్ కిట్ ను వ్యాపారవేత్త కోలేటి సత్యయ్య దంపతులు అందజేశారు.సుభాష్ నగర్ యూత్ ఆధ్వర్యం లో ప్రభుత్వ పాఠశాల స్థలం లో పునః ప్రారంభించే వాలీబాల్ ఆట కోసం ,యువకులలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు, ప్రముఖ వ్యాపారవేత్త కోలేటి సూర్యకళ సత్యయ్య ఆర్థిక సహాయంతో యూత్ సభ్యులకు కొత్త వాలీబాల్ కిట్ ను అందించడం జరిగింది . వారికి సుభాష్ నగర్ యూత్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లవెల్లి శంకర్, బొంపల్లి మల్లేష్, పంజా సాయిరాం గౌడ్, బొంగోని శ్రీనివాస్ గౌడ్, గట్టు ప్రశాంత్, సుతారి సుధాకర్, పెండ్యాల రాజ్ కుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పాడి, పంట రైతుకు రెండు కళ్ళు



**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఫిబ్రవరి 14 :** ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కు మహిళలు మూల స్తంభాలాంటివారని, నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని , గృహిణిగా బాధ్యతలను నిర్వర్తిస్తూనే పలు వ్యాపారాలు, వృత్తులు, ఉద్యోగాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతూ విజయాల బాటలో పయనిస్తున్నారని మహిళా సాధికారత , వ్యాపార వ్యవస్థాపకత కమిటీ చైర్మన్ బెల్లం మాధవి తెలిపారు. స్వదేశీ మేళా ప్రోగ్రాం లో భాగంగా శుక్రవారం రోజున మహిళా ఆర్థిక స్వాలంబన, అభివృద్ధి అంశంపై స్వశక్తి మహిళలకు సెమినార్ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆమె మాట్లాడుతూ మహిళలు చిన్న తరహా, కుటీర పరిశ్రమల వంటివి స్థాపించి తాము స్వయం ఉపాధి పొందడమే కాకుండా ఇతరులకు ఉపాధి కల్పిస్తున్నారన్నారు. మహిళల కు ఆసక్తి ఉన్న రంగంలో ఉపాధి అవకాశాలను వెతుక్కుని స్థిరపడు తున్నారన్నారు. ముఖ్యంగా మహిళలను శక్తివంతం చేయడమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని, వివిధ రంగాల్లో అనేక మహిళా సాధికారత కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు. ప్రధానంగా సాధికారత అంటే బాధ్యత తీసుకునే సామర్థ్యమని , జీవితంలో తమ ఎంపికలను తామే నిర్ణయించుకునే హక్కు మహిళలకు ఉందన్నారు.అలాగే లింగ సమానత్వం, లైంగిక వేధింపులు, గృహహింస, చట్టపరమైన హక్కుల వంటి అంశాలపై అవగాహన పెంచడానికి , సాంప్రదాయ నైపుణ్యాలను అప్ గ్రేడ్ చేయడానికి, అదే సమయంలో కొత్త నైపుణ్యాలను ప్రోత్సహించడానికి వివిధ నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాల లో మహిళలు తప్పకుండా పాల్గొనాలన్నారు.ఇవన్నీ కూడా మహిళలకు సాధికారత కల్పించే అంశాలేనన్నారు. ముఖ్యంగా మహిళలు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని, జీవనోపాధిని మెరుగుపరచుకోవాలన్నారు. అనంతర కాలాంశంలో లోకమాత,ధీరవనిత అహల్యాబాయి హెూల్కర్ గురించి కేశవ మెమోరియల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్, స్వదేశీ జాగరణ్ మంచ్ తెలంగాణ ప్రాంత మహిళా ప్రాంత మహిళా ప్రముఖ్,డా. కళ్లెం స్వప్న మాట్లాడారు. భారతదేశ సంస్కృతికి అహల్య భాయి విశేష కృషి చేశారని, ఆమె చేసిన కృషికి గుర్తింపుగా ఆమె పేరిట శ్రీ శక్తి పురస్కారాన్ని నెలకొల్పారని చెప్పారు. పరిపాలన సమయంలో అహల్య భాయి సేవకు, దానధర్మాలకు మారుపేరుగా నిలిచారన్నారు. మహ్మదీయుల దాడుల్లో శిథిలమైన అనేక దేవాలయాలను పునర్నిర్మించారన్నారు. హిందూ ధర్మ పునరుత్తేజ్జానికి ఆమె విశేష కృషి చేశారన్నారు. శుక్రవారం మధ్యాహ్నం పాడిపంట, రైతు ఆర్థిక స్వాలంబన సెమినార్ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఎన్నారై సామ ఎల్లారెడ్డి హాజరై మాట్లాడారు. వ్యవసాయం అనేక విషయాల సమ్మిళితమని , ప్రధానంగా వ్యవసాయభివృద్ధి, గ్రామీణభివృద్ధితో దగ్గరి సంబంధం కలిగి ఉందన్నారు. గ్రామీణ జనాభాలో ఎక్కువమంది ఏదో రూపంలో వ్యవసాయంలో నిమగ్నమై ఉన్నారని తెలిపారు. అత్యధిక వ్యవసాయ ఉత్పత్తి గ్రామీణ ప్రాంతాల్లోనే జరుగుతుందన్నారు. రసాయన వ్యవసాయం కంటే ప్రకృతి వ్యవసాయమే సంపూర్ణ వ్యవసాయ విధానమే శ్రేయస్కరమన్నారు. ప్రకృతి వ్యవసాయం నేల పునరుత్పత్తి , నీరు, గాలి నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుందని, పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని ఉత్పత్తి చేస్తుందన్నారు. సమగ్ర వ్యవసాయంతో రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, పంటలతో అనుసంధానానికి ఎన్నో రంగాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా రైతులు వారి ప్రాంతంలో ఉన్న వనరులను అనుసరించి వ్యవసాయంపై శ్రద్ధ చూపితే మన సాంప్రదాయ వృత్తిగా ఉన్న వ్యవసాయంలో అంటూనే కుటుంబానికి అదనపు ఆదాయం , ఉపాధి కలిగించుకోవచ్చన్నారు. పాడి పశువులు , సేంద్రియ ఎరువుల ఉత్పత్తి , కూరగాయల సాగు వంటివి సమగ్ర వ్యవసాయ విధానంలో రైతులకు అనుకూలమైనవన్నారు. సమగ్ర వ్యవసాయ విధానంతో రైతుకి ఆర్థిక అభివృద్ధి, వ్యవసాయానికి ప్రగతి అన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్వదేశీ జాగరన్ మంచ్ తెలంగాణ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ బల్ల స్వప్న, రాష్ట్ర సేవికాసమితి జిల్లా కార్యవాహిక బూర్ల విజయలక్ష్మి, సహ కార్య వాహిక కామారపు మంజుల,నగర కార్యవాహిక కళ్లెం కవిత, పాక సంధ్య రేఖా, రమ, స్వరూపరాణి , ప్రముఖ న్యూట్రిషనిస్ట్ కాచం దీప్తి లతో పాటు కరీంనగర్ డైరీ చైర్మన్, స్వదేశీ మేళ కన్వీనర్ రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.